# తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష

## పత్రికా ప్రకటన

తేది. 18.06.2016

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో మే 22, 2016న నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఫలితాల్లో ఫలితాలను తేది 17.06.2016న ప్రకటించడం జరిగింది. OMR షీట్లు/ సమాధాన పత్రాలపై బుక్‌లెట్ కోడ్ వేయని అభ్యర్థుల OMR షీట్లను మూల్యాంకనం చేయడం జరగదని అభ్యర్థులకు హాల్‌టికెట్ మరియు OMR షీట్‌లో సూచించినప్పటికీ 3677 మంది అభ్యర్థులు బుక్‌లెట్ కోడ్‌లను నమోదు చేయలేదు. అలాగే 216 మంది ఒకటి కంటే ఎక్కువ కోడ్‌లను షేడ్ చేయడం జరిగింది. అందువల్ల వారి ఫలితాలను ప్రకటించలేదు (విత్‌హెల్డ్ గా సూచించడం జరిగింది).

టెట్-2016 పరీక్ష రాసిన అభ్యర్థులు తమ OMR ప్రతులను మే 21, 2016 నుండి tstet.cgg.gov.in వెబ్‌సైట్ నుండి రూ. 15/-లు ఆన్‌లైన్‌లో చెల్లించి పొందవచ్చని రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ (ఎస్.సి.ఇ.ఆర్.టి.) డైరెక్టర్ శ్రీ ఎస్.జగన్నాథరెడ్డి గారు పత్రికా ప్రకటనలో తెలిపారు.